# వాతావరణాన్ని మతతత్వీకరించే కుట్రతో ప్రజలు ప్రక్కదారి పట్టరాదు

**2022** మే 30న వారణాసి జిల్లా న్యాయమూర్తి జ్ఞానవాపి మసీదు కేసులో విచారణను 2022 జూలై 4 వరకు వాయిదా వేశాడు.

మసీదును పర్యవేక్షిస్తుండే అంజుమన్ ఇంతజామియా మసీదు (ఏఐఎమ్), కేసు నిర్వహణకు వున్న పరిస్థితిని ప్రశ్నించటంతోపాటు ప్రార్థనాస్థలాల (ప్రత్యేక ఏర్పాట్లు)-1991 చట్టానికి విరుద్ధంగా వున్న కారణంగా ఈ కేసును కొట్టివేయాలని కోరింది. విచారణను వాయిదా వేయటమనేది మతతత్వశక్తులకు మరింత సమయమివ్వటం ద్వారా మత ఉద్రిక్తతలు పెరగటానికి దోహదపడుతుందని, వివిధ మతవిశ్వాసాలు కలిగినవారి మధ్య సామరస్యం నెలకొనాలని కోరుకునే ప్రగతిశీల, ప్రజాస్వామ్యశక్తులు సంశయించాయి.

భారత ప్రజలమైన మనం ధరల పెరుగుదలకు, నిరుద్యోగానికి వ్యతిరేకంగా; దేశాన్ని తెగనమ్మటానికి వ్యతిరేకంగా; దేశంలో పరిస్థితిని మతతత్వీకరించే కుట్రకు వ్యతిరేకంగా మనల్ని మనం నిర్మాణయుతం గావించుకోవటానికి ఈ సమయాన్ని తప్పక వినియోగించుకోవాలి. ఏఐఎమ్ నాయకులు న్యాయస్థానాలలో పోరాడుతున్న విధంగా మనం వీధులలో పోరాడాలి. అయితే ఏఐఎమ్ కూడా ఈ గుల్ల నుండి బయటకు వచ్చి ప్రజలపై సాగే అన్ని విధాలైన పీడన అణచివేతలకు వ్యతిరేకంగా నిర్మాణయుతం చేయటానికి సిద్ధం కావాలి. ఐక్యంగా వుంటే గెలుపు మనదే.

మే 30వ తేదీన సంశయించినదే నిజమైంది. జ్ఞానవాపి మసీదు నిర్వహణకున్న పరిస్థితి కేసును అనుమతించటం, మరియు దానిపై విచారణను 2022 జులై 4 వరకు వాయిదా వేయటం మతతత్వశక్తులు నిర్మాణయుతం గావటానికి, విషాన్ని చిమ్మటానికి అవకాశమిచ్చింది. అనేక రాష్ట్రాలలోని చాలా చారిత్రక కట్టడాలు, మసీదులు, ఈద్గాల క్రింద శివలింగాలున్నాయని ప్రకటించటం ద్వారా బిజెపి, దాని అనుబంధ సంస్థలు మతతత్వ ఉద్రిక్తతలను రేపటం ప్రారంభించాయి. కాన్పూరు, ఢిల్లీ, కర్నాటక మరియు ఇతరచోట్ల ప్రదర్శనలు నిర్వహించారు. బిజెపి అధికార ప్రతినిధి నుపుర్ శర్మ మరియు బిజెపి ప్రముఖ నాయకులు నవీన్ జిందాల్‌లు మహమ్మద్ ప్రవక్తను అవమానిస్తూ వ్యాఖ్యానాలు చేయటం దేశంలోని ముస్లిములనేగాక, విదేశాలలోని ముస్లిములను గాయపరిచింది. నుపుర్ శర్మ, నవీన్ జిందాల్‌లను "ప్రధాన స్రవంతిలో ఇమడని వ్యక్తులు"గా భావిస్తూ దేశంలో ఎవరూ వారి విపత్తు నివారణ ప్రయత్నాలను నమ్మటానికి సిద్ధంగాలేరు. ఇది బలమైన ఆర్థిక ప్రాముఖ్యత కలిగిన దౌత్య సంక్షోభంగా మారింది.

మత మైనారిటీలలోని మతతత్వ శక్తులు ఈ అవకాశాన్ని తీసుకొని తమ స్వీయ కెరీరిస్టు, అవకాశవాద దృక్పథంతో కొంత మతతత్వ క్రీడ నడపాలని భావించారు. సాధారణ మత మైనారిటీ ప్రజానీకం నడుమ లోతైన గాయపు భావనను రెచ్చగొట్టే విషపూరిత విద్వేష ఉపన్యాసాలు ప్రారంభించారు. ఫలితంగా బిజెపి కోరుకున్న ఆటనే మత మైనారిటీలు ఆడుతున్నారన్నమాట.

లౌకిక వాతావరణాన్ని మతతత్వీకరించే అన్ని ప్రయత్నాలనూ సిపిఐ(ఎం-ఎల్) తీవ్రంగా ఖండిస్తోంది.

విద్వేష వ్యాఖ్యలు చేసిన బిజెపి అధికార ప్రతినిధి ఈనాటికీ విస్తృతంగా తిరుగుతూ వుండటాన్ని ఖండిస్తూ బిజెపి కంటితుడుపు బాధ్యతను ఆపాలని డిమాండ్ చేస్తోంది. నుపుర్ శర్మ, నవీన్ జిందాల్ ఇరువురినీ తక్షణమే శిక్షించాలి.

దేశంలోని ప్రజాస్వామ్య శక్తులకు పిలుపు –

★ వాతావరణాన్ని మతతత్వీకరించే ఈ క్రీడతో ప్రజానీకం ప్రక్కదోవ పట్టరాదు.

★ ధరల పెరుగుదల, నిరుద్యోగం వంటి ప్రజల తక్షణ సమస్యలపై పోరాడేందుకు ఆలస్యంకాకుండా చేతులు కలుపుదాం

★ ఇరుగుపొరుగువారందరితో శాంతిని కోరుకుందాం.

**విశ్వం**

ప్రధాన కార్యదర్శి

సిపిఐ(ఎం-ఎల్)

**కోల్‌కతా**

**11-6-22**